ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 15-09-2026 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 వికసిత్ భారత్ సాధనలో ICWA కీలక పాత్ర పోషిస్తుందని, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.
2. DRDO, పరిశ్రమల మధ్య భాగస్వామ్యం దేశాన్ని రక్షణ రంగ తయారీలో ఒక గ్లోబల్ హబ్‌గా మార్చగలదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
3. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలనే లక్ష్యంతో భారత్, కెనడా దేశాలు న్యూఢిల్లీలో నాలుగో విడత చర్చలను ప్రారంభించాయి.
4. టి20 అంతర్జాతీయ పురుషుల క్రికెట్‌లో బాగంగా ఢిల్లీలో ఈరోజు జరిగే మ్యాచ్ లో భారత్ , ఆఫ్ఘనిస్తాన్ జట్లు తలపడుతాయి.

----------------------------

**ICWA SILVER JUBILEE- VP- EAM**

2047 నాటికి వికసిత్ భారత్ సాధనలో ICWA కీలక పాత్ర పోషిస్తుందని, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ రజతోత్సవ వేడుకలను ఉద్దేశించి ఉప రాష్ట్రపతి ప్రసంగిస్తూ.... న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ఎంతో విశిష్టమైనదని, ఏకగ్రీవంగా ఆమోదించిన న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఒక గొప్ప విజయంగా ప్రశంసించారు.

**Byte- C P Radhakrishnan**

ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, గ్లోబల్ సౌత్ ఆందోళనలతో పాటు ప్రపంచ సవాళ్లపై భారత్ తన దృక్పథాన్ని మరింత ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరుస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయని, భారత్ పట్ల అంచనాలు పెరిగాయని అన్నారు.

**Byte- Dr S Jaishankar**

**NSD**

**-------------------------**

**ENGINEERS DAY**

భారతదేశం గర్వించదగిన గొప్ప ఇంజనీర్లలో ఒకరైన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఈరోజు జాతీయ ఇంజనీర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. విశ్వేశ్వరయ్య చేసిన సేవలను స్మరించుకోవడానికి, దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్రను గౌరవించడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఎం. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులు అర్పించారు. ఎం. విశ్వేశ్వరయ్య ఒక గొప్ప ఇంజనీరింగ్ ప్రతిభావంతుడనీ, ఆయన దేశ నిర్మాణ దృక్పథం పౌరులకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ప్రధానమంత్రి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. రేపటి కోసం ఆవిష్కరణలు చేస్తూ, పరిష్కారాలను అందిస్తూ దేశ నిర్మాణానికి తోడ్పడుతున్న ఇంజనీర్లందరికీ ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

**S/B – PM MODI**

ఎం. విశ్వేశ్వరయ్య జీవితం క్రమశిక్షణ, ఆవిష్కరణ, ప్రజా సేవలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. దేశ నిర్మాణనికి ఆయన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

దేశ నిర్మాణంలో ఎం. విశ్వేశ్వరయ్య చేసిన విశేష కృషులు కీలక పాత్ర పోషించాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి అవిశ్రాంత ఆవిష్కరణలే భారతదేశ పురోగతిని ముందుకు నడిపిస్తున్నాయని హోంమంత్రి పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**PREZ- NUAKHAI FESTIVAL**

వ్యవసాయ ఆధారిత పండుగ అయిన నువ్‌ఖాయ్ సందర్భంగా దేశ ప్రజలకు, ముఖ్యంగా ఒడిశా ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. నువ్‌ఖాయ్ కేవలం ఒక సాంప్రదాయ పండుగ మాత్రమే కాదని, సామూహిక విందులు, స్నేహితుల కలయికల ద్వారా సామాజిక, కుటుంబ సాన్నిహిత్యానికి ఒక ప్రతీక అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ పండుగ ద్వారా పరస్పర సద్భావన, సామరస్యం మరింత బలపడతాయని ముర్ము అన్నారు.

**NSD**

-------------------------

**PM- SAMVATSARI**

సంవత్సరి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. క్షమాగుణం , దయ ప్రతి బంధాన్ని బలపరుస్తాయని సంవత్సరరి గుర్తుచేస్తుందని సోషల్ మీడియా వేదికగా మోదీ పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**BIRLA- DEMOCRACY DAY**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మాత్రమే కాకుండా, ప్రాచీన నాగరికతలో ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని భారత్ వేడుకగా జరుపుకుంటోందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా ఆధునిక ప్రజాస్వామ్య సంస్థలు రూపుదిద్దుకోవడానికి చాలా కాలం ముందే, ప్రాచీన భారతీయ గ్రంథాలు సామూహిక చర్చల గురించి, ప్రజా సభల గురించి ప్రస్తావించాయని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. చర్చలు, సంప్రదింపులు, సభ, సమితి ల గురించి రుగ్వేదం ప్రస్తావిస్తుందని చెప్పారు. అలాగే వైశాలితో సహా ప్రాచీన గణతంత్ర రాజ్యాలు, గణ-సంఘాలలో కాలక్రమేణా స్వయంపాలన, సంప్రదింపుల సంస్థల సంప్రదాయాలు అభివృద్ధి చెందాయని తెలిపారు.

**NSD**

**-------------------------**

**RAJANTH- VIMARSH**

DRDO, పరిశ్రమల మధ్య భాగస్వామ్యం భారతదేశాన్ని రక్షణ రంగ తయారీలో ఒక గ్లోబల్ హబ్‌గా మార్చగలదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన DRDO-ఇండస్ట్రీ సినర్జీ మీట్, విమర్శ్ 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ... క్షిపణుల నుండి రాడార్ల వరకు, యుద్ధ విమానాల నుండి నీటిలో కదిలే జలాంతర్గాముల వరకు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్ నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు ప్రతి రంగంలోనూ డిఆర్‌డిఓ తన సామర్థ్యాలను నిరూపించుకుందని పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**INDIA - CANADA TALKS**

2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలనే లక్ష్యంతో, ప్రతిపాదిత సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కోసం భారత్, కెనడా దేశాలు న్యూఢిల్లీలో నాలుగో విడత చర్చలను ప్రారంభించాయి. నిన్న ప్రారంభమైన ఈ ఐదు రోజుల చర్చలు సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2024-25లో ఉన్న 8.66 బిలియన్ అమెరికన్ డాలర్లతో పోలిస్తే, 2025-26లో 8.22 శాతం క్షీణించి 7.95 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంది. కెనడాకు భారత్ ప్రధానంగా ఫార్మాస్యూటికల్స్, ఇనుము, ఉక్కు, సీఫుడ్, పత్తి వస్త్రాలు, ఎలక్ట్రానిక్స్, రసాయనాలను ఎగుమతి చేస్తుండగా; పప్పుధాన్యాలు, ముత్యాలు, విలువైన రాళ్ళు, బొగ్గు, ఎరువులు, కాగితం, ముడి చమురును ప్రధానంగా దిగుమతి చేసుకుంటోంది. భారత్ నుండి కెనడాకు ప్రధాన సేవా రంగ ఎగుమతులలో టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్, ఇతర వ్యాపార సేవలు ఉన్నాయి. CEPA మూడవ విడత చర్చలు గతంలో జూలై నెలలో ఒట్టావాలో జరిగాయి.

**NSD**

-------------------------

**REV. GUJARAT WCEF**

వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్ 2026 సదస్సు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో గల మహాత్మా మందిర్‌లో ఈరోజు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సంయుక్తంగా ప్రారంభించారు. సర్క్యులర్ ఎకానమీ, ప్రజలు, శ్రేయస్సు కోసం పరివర్తన అనే ఇతివృత్తంతో దక్షిణాసియాలో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సులో 65కు పైగా దేశాల నుండి 2వేల మందికి పైగా పాల్గొంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత్ తన ప్రాచీన సాంస్కృతిక ఆచారాలైన వస్తువులను తిరిగి ఉపయోగించడం, సంరక్షణ విలువలను నేటి ఆధునిక విధానాలకు అనుగుణంగా మార్చుకుందని భూపేందర్ యాదవ్ స్పష్టం చేశారు.

**NSD**

-------------------------

**DOORDARSHAN- 67TH FOUNDATION DAY**

భారత ప్రభుత్వ ప్రజా ప్రసార మాధ్యమం దూరదర్శన్ ఈరోజు 67వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1959 సెప్టెంబర్ 15న ఆల్ ఇండియా రేడియో కింద ఒక ప్రయోగాత్మక టెలివిజన్ సేవగా ఇది ప్రారంభమైంది. నాటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ దీనిని ప్రారంభించారు. 1976 ఏప్రిల్ 1న ఆల్ ఇండియా రేడియో నుండి విడిపోయి స్వయంప్రతిపత్తిని సాధించింది. 1982లో ఢిల్లీలో జరిగిన ఆసియా క్రీడల సమయంలో రంగుల టెలివిజన్ ప్రవేశపెట్టడంతో దూరదర్శన్ ఆకర్షణ మరింత పెరిగింది.

1997 సెప్టెంబర్ 23న ప్రసార్ భారతి కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత ఇది మరింత వృత్తిపరమైన సేవలందించడం ప్రారంభించింది. ప్రస్తుతం 35 శాటిలైట్ ఛానెళ్లు, 66 స్టూడియో కేంద్రాలతో వివిధ ప్రాంతీయ మాధ్యమాల ద్వారా దూరదర్శన్ ప్రజలకు సేవలందిస్తోంది. రామాయణ్,

మహాభారత్, , మాల్గుడి డేస్, శక్తిమాన్, చిత్రహార్, ఫౌజీ, సర్కస్ వంటి ఎన్నో అద్భుత ధారావాహికలను ప్రసారం చేసి ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. సమాచార ప్రసారంతో పాటు సాంస్కృతిక పరిరక్షణలో , జాతీయ సమైక్యతలో దూరదర్శన్ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని నూటికి నూరు శాతం జనాభాకు ఇది శాటిలైట్ , డీటీహెచ్ సేవల ద్వారా చేరువవుతోంది.

**NSD**

**-------------------------**

**UPI- PAYMENT**

UPI  ద్వారా జరిగే 2,000 రూపాయల వరకు లావాదేవీలపై బ్యాంకులు ఎలాంటి ఛార్జీలు విధించకూడదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రూపే డెబిట్ కార్డుల ద్వారా చేసే ఈ చెల్లింపులపై ఎటువంటి ఛార్జీలు వర్తించవని, ఈ లావాదేవిలపై బ్యాంక్, సిస్టమ్ ప్రొవైడర్ ఎలాంటి ఛార్జీలు విధించలేరని గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. UPI లావాదేవీలపై నిబంధనలను స్పష్టం చేయడానికి చెల్లింపు ,పరిష్కార వ్యవస్థల చట్టం కింద ఈ మార్పులను ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. వ్యక్తి నుండి వ్యక్తికి జరిగే అన్ని UPI లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. UPI వినియోగదారులపై ఛార్జీలు విధించే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

**NSD**

**-------------------------**

**MORN-IMD**

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, హర్యానా, చండీగఢ్ ఢిల్లీలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే కేరళ, మాహె, పంజాబ్, కర్ణాటక,

పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో కూడా ఈరోజు ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

**-------------------------**

**REV. EN'S CRICKET**

టి20 అంతర్జాతీయ పురుషుల క్రికెట్‌లో బాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈరోజు జరిగే రెండో మ్యాచ్ లో భారత్ , ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది.. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 తేడాతో ఆధిక్యంలో ఉంది.

**NSD**

**-------------------------**

**GAURAV DP-1 15.09.2026**

**ICWA SILVER JUBILEE- VP- EAM**

Vice President C. P. Radhakrishnan today said that amid a world weighed down by conflicts and contradictions, the successful BRICS summit held in New Delhi stands out as truly remarkable. Addressing the Silver Jubilee Celebration of the Indian Council of World Affairs (ICWA) as an Institution of National Importance in the national capital, he praised the unanimously adopted New Delhi Declaration as a major achievement. He noted that ICWA will play an key role in the goal of Viksit Bharat by 2047 because the organization has the legacy, institutional framework, and intellectual tradition.

**Byte- C P Radhakrishnan**

Speaking on the occasion, External Affairs Minister Dr S Jaishankar said that India is articulating with greater confidence its perspectives on global challenges, including those that concern the Global South. He said that the country's interests have become increasingly global, its responsibilities have grown, and expectations of India have also risen correspondingly. Dr Jaishankar underlined that as a country's global role is growing, the intellectual engagement with international affairs must keep pace. He also highlighted that a rising India must increasingly bring its own history, experience, interests, concepts, and even terminology to the way it approaches the world.

**Byte- Dr S Jaishankar**

The Indian Council of World Affairs was established in 1943 by a group of Indian intellectuals as a think tank. It was registered as a non-official, non-political and non-profit organisation under the Registration of Societies Act 1860. By an Act of Parliament in 2001, the Indian Council of World Affairs has been declared an institution of national importance. The Vice President of India is the ex-officio President of ICWA.

**<><>AMAN/1152 HRS**

**GAURAV DP-1 15.09.2026**

**RAJANTH- VIMARSH**

Defence Minister Rajnath Singh today said that partnership between DRDO and industry can make India a global hub for defence manufacturing. Addressing the DRDO-Industry Synergy Meet, 'VIMARSH 2026', in the national capital, Mr Singh said that over the years DRDO has demonstrated its capabilities in every field, from missiles to radars, combat aircraft to submarines, electronic warfare system to Artificial Intelligence.

Mr Singh said that DRDO is today the apex organisation for research and development in the defence sector. However, he underlined that efforts by the government or DRDO alone are not sufficient for research and development in the defence sector. He said it is a collaborative effort and this collaboration is the core message of VIMARSH 2026.

**(S/B: RAJNATH SINGH)**

**ANKIT/SHIVANG/1200 HRS**

**GAURAV DP-I 15.09.2026**

**PM- SAMVATSARI**

Prime Minister Narendra Modi today extended his greetings to the people on the occasion of Samvatsari. In a social media post, the Prime Minister said that Samvatsari reminds everyone that forgiveness and compassion strengthen every bond. He hoped that on this sacred occasion, humility will guide people and kindness and goodwill will shape every action.

**SHIVANG/DIPENDRA/1122 HRS**

**GAURAV DP-I 15.09.2026**

**REV. GUJARAT WCEF**

**Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav underlined India's commitment to embedding circular economy principles into its sustainable development framework. The Minister stressed that India has modernized it's deep rooted ancient cultural practices of reuse, repair, and conservation values into contemporary policies under the leadership of Prime Minister Narendra Modi. Addressing the inaugural session of the 10th edition of World Circular Economy Forum (WCEF) 2026, at Mahatma Mandir in Gandhinagar today, the Minister emphasized the initiatives such as of Extended Producer Responsibility (EPR) regulations and Mission life as crucial steps in its circularity journey.**

**[S/B-BHUPENDER YADAV]**

**<><><>KAUMUDEE/APARNA KHUNT/1213 HRS**

**GAURAV DP-I 15.09.2026**

**ENGINEERS DAY**

National Engineers' Day is being celebrated today to honor the birth anniversary of Bharat Ratna Mokshagundam Visvesvaraya, one of India's greatest engineers. The day is celebrated every year on 15th September to

remember Visvesvaraya's contributions and honour the role of engineers in the nation's growth.  Prime Minister Narendra Modi paid tributes to M Visvesvaraya on his birth anniversary. In a social media post, Mr Modi said that M. Visvesvaraya was an engineering genius whose nation-building vision continues to inspire citizens. The Prime Minister extended his greetings to engineers for their contributions to building, innovating, and providing solutions for a better tomorrow.

In a social media post, Defence Minister Rajnath Singh said that M Visvesvaraya's life remains an enduring example of excellence, discipline, innovation and public service. Mr Singh added that his extraordinary contribution to India's nation-building journey will always be remembered.

Union Home Minister Amit Shah said that M Visvesvaraya's remarkable contributions played a crucial role in nation-building. Extending greetings to engineers, the Home Minister said that their relentless innovations drive India's progress through perpetual growth.

**<><>RISHU/DIPENDRA/1030 HRS**

**SJ MP-I 15-09-2026**

**MORN-IMD**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Haryana, Chandigarh and Delhi today. Similar Weather Conditions are also expected to prevail over Kerala, Mahe, Punjab, South Interior Karnataka, Sub Himalayan West Bengal, Sikkim,Tamil Nadu, Puducherry and Karaikal for the day.

The Met Department said that thunderstorms and lightning conditions will continue over Andaman and Nicobar Islands, Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha and Rajasthan during the next two to three days. Similar Weather Conditions are also expected to prevail over Andhra Pradesh, Arunachal Pradesh, Chhattisgarh, Gujarat, Haryana, Chandigarh, Lakshadweep, Madhya Pradesh,Uttar Pradesh and Uttarakhand for today.

**<><>ARZOO/0704HRS**

**SJ MP-I 15-09-2026**

**PREZ- NUAKHAI FESTIVAL**

President Droupadi Murmu today extended greetings to the people of

the country, especially the people of Odisha on the occasion of the agriculture-based community festival Nuakhai. In a social media post, the President said that Nuakhai is not just a traditional festival, it is also a symbol of social and familial intimacy through community feasts and reunions with friends. She said that through this festival, mutual goodwill and harmony will be further strengthened.

**<><>ARZOO/0802HRS**

**SJ MP-I 15-09-2026**

**BIRLA- DEMOCRACY DAY**

Lok Sabha Speaker Om Birla today said that democracy is not new to India, but is deeply rooted in the country's civilisational ethos. In a social media post on the International Day of Democracy, Mr Birla said that India celebrates not only its position as the world's largest democracy, but also a democratic tradition with deep roots in its ancient civilisation. He noted that long before modern institutions of representative democracy took shape, ancient Indian texts spoke of collective deliberation and public assemblies. He highlighted that the Rig Veda mentions the Sabha and Samiti, ancient assemblies associated with discussion, consultation and collective decision-making. Mr Birla also highlighted that traditions of self-governance and deliberative institutions evolved over time in ancient republics and Gana-Sanghas, including Vaishali. He said that from ancient assemblies to the world's largest electoral democracy, India's democratic journey is a remarkable continuum. He added that India's civilisational heritage reminds us that democracy is not merely about elections, but about dialogue, participation and respect for diversity, consensus and the dignity of every citizen. On this day, Mr Birla encouraged citizens to reaffirm their commitment to making India's democracy more participatory, inclusive, accountable and vibrant, while carrying forward the timeless democratic spirit of Bharat.

**<><>ARZOO/0813HRS**

**SJ MP-II 15.09.2026**
**INDIA - CANADA TALKS**

India and Canada have begun the fourth round of negotiations for the proposed Comprehensive Economic Partnership Agreement (CEPA) in New

Delhi, as both sides seek to boost bilateral trade to 50 billion US dollars by 2030. The five-day talks, which began yesterday, will continue until September 18 and cover key areas including trade in goods and services, rules of origin, and technical trade barriers, among others.

Bilateral trade between both the countries declined 8.22 percent to 7.95 billion US dollars in 2025-26 from 8.66 billion US dollars in 2024-25. India's major exports to Canada include pharmaceuticals, iron and steel, seafood, cotton garments, electronics and chemicals, while key imports include pulses, pearls and semi-precious stones, coal, fertilisers, paper and crude oil. India's main services sector exports to Canada include telecommunications, computer and information services, and other business services. Canada is also home to more than 425,000 Indian students and a large Indian-origin community. The third round of CEPA negotiations was held in Ottawa in July.

**RUPESH/PTI/0734HRS**

**GAURAV DP-I 15-09-2026**

**DOORDARSHAN- 67TH FOUNDATION DAY**

India's public service broadcaster Doordarshan is celebrating its 67th foundation day today. The public service broadcaster marked its inception in 1959 as an experimental television service under All India Radio. Over the decades, it has grown into a vital platform for information dissemination, cultural preservation, and national integration, reaching nearly 100 percent of the population through satellite and Direct to Home services. More from our correspondent.

**VC- SHIVANG**

***Established on 15th September 1959, Doordarshan marked the beginning of India's broadcasting era. The then President, Dr Rajendra Prasad, inaugurated the first broadcast on that day. Until 1975, it was a part of All India Radio. A pivotal moment came with the separation from All India Radio on 1st April, 1976, granting Doordarshan operational autonomy to expand its reach. The introduction of colour television in 1982, coinciding with the***

***Asian Games in Delhi, transformed Doordarshan's visual appeal and viewership. The establishment of Prasar Bharati as an autonomous corporation on 23rd September, 1997, under the Prasar Bharati Act, 1990, further professionalized Doordarshan, integrating it with All India Radio under a unified public broadcasting framework. With a network of 35 satellite channels and 66 Studio Centers, Doordarshan serves diverse linguistic and cultural communities, by delivering content in over 24 languages and various dialects. Doordarshan also aired some of the most iconic series, such as Ramayana, Mahabharat, Hum Log, Buniyaad, Chanakya, Malgudi Days, Shaktimaan, Chitrahaar, Fauji, Circus, and Udaan, which set high standards for exceptional programming and entertainment while sustaining its essential function of raising public awareness. SHIVANG MISRA, AKASHAVANI NEWS, DELHI.***

**SHIVANG/DIPENDRA/1111 HRS**

**CRICKET**

In Men's Cricket, India will take on Afghanistan in the second T20 International at the Arun Jaitley Stadium in Delhi today. The match will begin at 07:30 PM Indian Standard Time. India lead the three-match series one-nil after a convincing seven-wicket win in the opening match **on Sunday.** Despite the early loss of Sanju Samson, Abhishek Sharma played a blistering innings of 82 off 32 balls, supported by Ishan Kishan's 42 as India chased down target of 157 set by Afghanistan for the loss three wickets in 13.4 overs. Earlier, put into bat, Afghanistan posted 156 runs for the loss of eight wickets in their stipulated 20 overs.

The third match of the series will be played at the same venue on Thursday.